తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
ఆదివారం
07 సెప్టెంబర్ 2025
పేజీలు : 10
Follow :

# అమ్మాయిలు అన్ని రంగాల్లో రాణించాలి

## జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్




**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):** బాలికలు ఆరోగ్యం, స్వీయరక్షణకై మెళకువలు కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ - జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ బాలికలు అన్నిరంగాల్లో రాణించాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత ,వ్యాయామంతో పాటు స్వీయ రక్షణకై మెళకువలు కలిగి ఉండాలన్నారు. పౌష్టికాహారంతో ఆరోగ్యాన్ని కాపాడుకోవాల న్నారు. విద్యావకాశాలను సద్వినియోగం చేసుకొని, ఉన్నత లక్ష్యాలను నెరవేర్చుకుంటూ గమ్యాలను చేరుకోవడానికి దృఢ సంకల్పం కలిగి ఉండాలన్నారు. అమ్మాయిలు అన్ని రంగాలలో రాణించాల న్నారు. ప్రతి ఒక్కరూ బాలికా విద్యపై ప్రత్యేక శ్రద్ధ, లింగ సమానత్వం , బాల్య వివాహాల నిర్మూలనకు బాధ్యతాయుతంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలనీ సూచించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డెప్యూటీ కలెక్టర్ మరియు జిల్లా సంక్షేమాధికారి (ఇంచార్జి) రాజేందర్ గౌడ్, డిప్యూటీ. డి యం హెచ్ ఓ డా.శైలజ, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ యాదమ్మ, మహిళా సాధికారత కేంద్రం జిల్లా కోఆర్డినేటర్ నర్సింహులు, జెండర్ స్పెషలిస్టులు అనిత, నరసింహ, భారతి, ప్రాజెక్టు అసోసియేట్ నరేష్, కమ్యూనిటీ ఎడ్యుకేటర్ లక్ష్మికాంత్, అధ్యాపకులు విద్యార్థినులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు

## జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి





**వనపర్తి బ్యూరో సెప్టెంబర్ 6 జనంసాక్షి** జిల్లాలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శనివారం పెద్దమందడి మండలం వెల్టూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆకస్మికంగా తనిఖీ చేశారు. జ్వరాలతో వచ్చిన ప్రతి ఒక్కరికి డెంగ్యూ పరీక్షలు నిర్వహించాలని, ర్యాట్ పరీక్షలో పాజిటివ్ వస్తె రక్త నమినాను ఎలిజా పరీక్షకు పోయించాలని వైద్యులను ఆదేశించారు. ప్రాథమిక స్థాయిలోనే రోగాన్ని గుర్తించడం వల్ల మెరుగైన వైద్యం అందించవచ్చు. జిల్లాలోని గురుకుల పాఠశాలలు, సంక్షేమ పాఠశాలలు, కే.జి.బి.వి లు, అన్ని వసతి గృహాల్లో చదువుకుంటున్న విద్యార్థులకు ప్రతి రోజు కొన్ని పాఠశాలల చొప్పున అందరికీ ముందస్తు వైద్య పరీక్షలు నిర్వహించాలని జిల్లా వైద్య అధికారిని ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది లేదా మరేదైనా సమస్యలు ఉంటే ప్రతిపాదనలు సమర్పించాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు సరైన వైద్యం, గర్భిణీలకు సమయానుసారం పరీక్షలు చేయాలని ఆదేశించారు. జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా శ్రీనివాసులు, మెడికల్ ఆఫీసర్ తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.



# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

**పిఎం శ్రీ స్పోర్ట్స్ మెటీరియల్ విద్యార్థులు వినియోగించుకోవాలి**

**పదవ తరగతిలో శత శాతం ఫలితాలు సాధించాలి**

**తొగరపల్లి ఉన్నత పాఠశాల లో మెగా వన మహోత్సవం**

**జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య**

**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 06 (జనం సాక్షి)** పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. శని వారం కొండాపూర్ మండలం తొగరపల్లి ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల ఆవర ణలో మెగా వన మహోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య ముఖ్య అతిథిగా హాజర య్యారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశం లో కలెక్టర్ మాట్లాడుతూ... వన మహోత్స వం కార్యక్రమం విద్యార్థులకు పర్యావరణ సంరక్షణపై అవగాహన కల్పిస్తుందన్నారు. పదవ తరగతి విద్యార్థులతో మిగతా 2లో..



## మాజీ మంత్రి హరీష్ రావును కలిసిన నర్సాపూర్ ఎమ్మెల్యే

**మెదక్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 6 (జనం సాక్షి):** మాజీ మంత్రి హరీష్ రావు ఇటీవల లండన్ పర్యటనకు వెళ్లి తిరిగి శనివారం ఉదయం హైదరాబాద్ కి వచ్చిన సందర్భంగా హరీష్ రావు ను నర్సాపూర్ ఎమ్మెల్యే సునితారెడ్డి మర్యాదపూర్వకంగా ఆయన నివాసంలో బీఆర్ఎస్ శ్రేణులతో కలిశారు. ఎమ్మెల్యే లు చింతా ప్రభాకర్ రెడ్డి,కొత్త ప్రభాకర్ రెడ్డి, నాయకులు మన్సూర్ , కల్లూరి హరికృష్ణ, గుండ్ల పల్లి వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

**లండన్‌లో హరీష్ రావును కలిసిన పైతర వాసి**

**కొల్చారం, సెప్టెంబర్ 6 (జనం సాక్షి):**




ఇటీవల లండన్ పర్యటనకు వెళ్ళిన మాజీ మంత్రి హరీష్ రావును మెదక్ జిల్లా కొల్చారం మండలం పైతర వాసి గోవింద్ రెడ్డి గారి ప్రశాంత్ రెడ్డి కలిశారు. లండన్ లో ప్రవాస భారతీయుల సమావేశానికి మాజీ మంత్రి హరీష్ రావు వస్తున్నాడని సమాచారం తెలుసుకున్న గోవింద్ రెడ్డి గారి ప్రశాంత్ రెడ్డి తన స్నేహితులతో కలిసి హరీష్ రావును కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

# నిమజ్జనంలో అపశృతి

## డాన్స్ చేస్తూ కుప్పకూలి మున్సిపల్ కార్మికుని మృతి





**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):** నారాయణపేట జిల్లా కేంద్రంలో శనివారం గణేష్ నిమజ్జనంలో అపశృతి చోటు చేసుకుంది. వినాయకుని ముందు డాన్స్ చేస్తూ కుప్పకూలి పడిపోయి మున్సిపాలిటీలో వాటర్ సెక్షన్‌లో ఔట్ సోర్సింగ్ కార్మికుడు బురుడువాడి నివాసి శేఖర్(45) మృతి చెంది ఉత్సవంలో విషాదం నింపాడు. ఏరియా ఆసుపత్రి ముందు గణేష్ డీజే ముందు డాన్స్ ఆడుతూ కిందపడి అపస్మారక స్థితిలో పడడంతో హుటాహుటిన విషయం తెలుసు కున్న స్థానిక ఎస్సై వెంకటేశ్వర్లు వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ బండి వేణుగోపాల్ సహాయంతో సిపిఆర్ నిర్వహించినా ఫలితం లేకపోయింది. వెంటనే ఆటోలో వేసుకొని పాత బస్టాండ్ దగ్గర ఉన్న యశోద హాస్పిటల్ ముందు హుటాహుటిన డాక్టర్‌తో చికిత్స చేసిన లాభం లేకపోయింది. శేఖర్ అప్పటికే వ్యక్తి మృతి చెందాడని డాక్టర్ తెలిపారు. శవాన్ని జిల్లా ఆస్పత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నారు.

**బిజెపి నేతల పరమార్శ..**

మున్సిపల్ కార్మికుడు శేఖర్ కుప్పకూలి మృతి చెందిన విషయం తెలుసుకున్న బిజెపి రాష్ట్ర సీనియర్ నేత రాష్ట్ర క్రమశిక్షణ సంఘం సభ్యులు నాగురావు నామాజీ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే. రతంగ్ పాండు రెడ్డి జిల్లా ఆస్ప త్రికి చేరుకుని భౌతిక కాయాన్ని సందర్శించి సంతాపం తెలిపారు. శేఖర్ కుటుంబ సభ్యులను ఓదార్చి పరామర్శిం చారు.



## లబ్ధిదారులే నమోదు చేయవచ్చు : ఏఈ

**పాపన్నపేట, సెప్టెంబర్ 6 (జనంసాక్షి) :**
ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులే తమ ఇంటి నిర్మాణాన్ని దశల వారీగా టిజిహెచ్ సిఏల్ యాప్‌లో ఫోటోలు (అప్లోడ్) నమోదు చేయవచ్చని హౌసింగ్ ఏఈ అరుణ్ ప్రసాద్ గౌడ్ తెలిపారు. శనివారం ఎల్లాపూర్,పొడ్చన్ పల్లి తండా, చిత్రియాల,కొడపాక గ్రామాలలో క్షేత్ర స్థాయిలో వెళ్లి నమోదు ప్రక్రియను పరిశీలించి వారికీ వివరించారు. లబ్ధిదారులు చేస్తున్నారని, గ్రామపంచాయతీ కార్యదర్శులు నిర్లక్ష్యం వహించవద్దని సూచించారు .

## ఓటరు లిస్ట్‌పై అభ్యంతరాల స్వీకరణ : ఎంపీడీవో



**సంగారెడ్డి, సెప్టెంబర్ 06 (జనం సాక్షి)**
తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం ఇచ్చిన షెడ్యూల్ ప్రకారం ఎంపీటీసీ, జడ్పిటిసి వార్డుల వారీగా ఫోటో ఓటర్ల జాబితా అన్ని గ్రామ పంచాయతీ ల లో , మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రదర్శించడం జరిగిందని చౌటాపూర్ ఎంపీడీవో కే. శంకర్ తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఫోటో ఓటర్ల జాబితాలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఈనెల 8 వరకు లిఖితపూర్వకంగా అభ్యంతరాలు స్వీకరించడం జరుగుతుందన్నారు. అభ్యంతరాలు ఉన్నట్లయితే పంచాయతీ కార్యదర్శి ని సంప్రదించాలని తెలిపారు. అనంతరం పరిశీలించి సవరణ చేయడం జరుగుతుందని ఎంపీడీవో తెలిపారు. చౌటకూర్ మండలంలో మొత్తం ఓటర్లు 17,708 ఉండగా పురుషులు 8,578, మహిళలు 9129, ఇతరులు 1 ఉన్నట్లు తెలిపారు. మొత్తం పోలింగ్ కేంద్రాలు 39 ఉన్నట్లు తెలిపారు. అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు.

## అంజన్నను దర్శించుకున్న భక్తులు

**శివ్వంపేట సెప్టెంబర్ 6 జనంసాక్షి:**
శివ్వంపేట మండలం చిన్నగొట్టిముక్ల గ్రామ పంచాయతీ పరిధిలోని చాకరిమెట్ల సహకార ఆంజనేయస్వామి స్వామివారినీ వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు శనివారం దేవాలయంలో స్వామివారికీ దర్శించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు, ప్రముఖులు, అర్చకులు ఆంజనేయస్వామి వారికీ అభిషేకం, అర్చన, మన్యాసుక్త పారాయణం, బిల్వ దళర్చన, ఆకుపూజా, పంచామృతాలతో అభిషేకాలు చేపట్టారు. అలాగే వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు సత్యనారాయణ స్వామి వ్రత మండపంలో దంపతుల వారీగా సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలను ఆచరించి, వారి మొక్కులు తీర్చుకున్నారు. రామ మందిరంలో స్వామివారి దర్శించుకొని భక్తులు అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం పౌండర్ చైర్మన్ ఆంజనేయశర్మ, ఆలయ పూజారులు శాస్త్రుల దేవాదత్తు శర్మ, దేవిశ్రీ ప్రసాద్ శర్మ, శ్రీ హర్షశర్మ, శివ్వంపేట ఆర్ఐ కిషన్, నాయకులు రాజాం బిక్షపతి యాదవ్, చండి అంజిరెడ్డి, రాజేందర్ నాయక్ లతో పాటు సిబ్బంది, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు పెద్ద సంఖ్యలో ఉన్నారు.



# జగదాంబ సేవాలాల్ మాలధారణ చేసిన మహారాజులు

**శివ్వంపేట సెప్టెంబర్ 6 జనంసాక్షి :**
గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీ జగదాంబ సేవ లాల్ మహారాజ్‌లా మాల ఎంతో పవిత్ర మైనది. ఈ సమయంలో గిరిజన యువకులు వారి వేషధరణ ఎర్ర అంగి, తెల్లదోతి గులాబీ కలర్ శాలువా వేసుకొని ధరిస్తారు. బంజారా లంబాడాల ఆరాధ్య దైవం సేవలాల్ మహారాజ్ జగదాంబ మాత మాలను శనివారం శివంపేట మండలం భీక్య తండా గ్రామ పరిధిలోని సేవాలాల్ జగదంబ గుట్ట ఆలయంలో ధరించారు. మొత్తం మాలా ధారులు 11 మంది సేవలాల్ స్వాములు ఈ మాల వేసుకున్నారు. ఈ మాల ధరించిన మహారాజ్‌లు 21 రోజులపాటు ఎంతో నియమ, నిష్ఠలతో పగలు, రాత్రి చన్నీటి స్నానాలు చేసి ఉదయం, రాత్రి ప్రత్యేక పూజలు చేపడుతారు. 21 రోజులు వారి దీక్ష పూర్తికాగానే, మహారాష్ట్రలోని పౌరాదేవి ఆలయంలో మాలను విరమణ జరుగుతుం దన్నారు. ఈ ఏడాది గురు మహారాజ్ రవి నాయక్ మహారాజ్, శ్రీనివాస్ చౌహన్ మహా రాజ్ పర్యవేక్షణలో పదిమంది కన్నె మహారా జులు మాలను ధరించారు. ఈ కార్యక్ర మంలో ఆలయ



వ్యవస్థాపకుడు గిరిజన సంక్షేమ సంఘం నర్సాపూర్ నియోజకవర్గ అధ్యక్షుడు సూర్యం చౌహన్, మహారాజులు ఉన్నారు.

## ప్రధాని చిత్రపటానికి క్షీరాభిషేకం



**ఘనపురం, సెప్టెంబర్ 6 (జనం సాక్షి) :**
జిఎస్‌టి పన్నును కేంద్రం మినహాంపు చేయడం పట్ల స్థానిక బిజెపి మండల నాయకుల ఆధ్వర్యంలో శనివారం బస్టాండ్ ఆవరణలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చిత్రపటానికి క్షిరాభి షేకం చేశారు. అనంతరం మండల అధ్యక్షులు బుచ్చిబాబు గౌడ్ మాట్లాడుతూ నిత్య అవసర సరకుల పైన జిఎస్‌టి వస్తు సేవల పన్నులపై తగ్గించడం తో పాటు హెల్త్ ఇన్సూరెన్స్, లైఫ్ ఇన్సూరెన్స్‌ల పైన పూర్తిగా జిఎస్‌టి తీసివేయండం జరిగిందని దేశ వ్యాప్తంగా ప్రజలు సంబరాలు జరుపుకుంటున్నారని అందులో భాగంగానే మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశామన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఎస్. టి మోర్చా అధ్యక్షులు కె. రవినాయక్, జిల్లా కౌన్సిల్ మెంబర్ డి. సత్య నారాయణ, జిల్లా ఓబీసీ కార్యదర్శి ఆశన్న, మండల ప్రధాన కార్యదర్శి గోపాల్, రెడ్డి కార్యదర్శి కె. కేశన్న, సీనియర్ నాయకులు రవీంద్ర, చారి,మండల కోశాధికారి మల్లేష్, నాయకులు కె. రాములు, చిలుక చెన్నయ్య సాగర్, భూత్ అధ్యక్షులు బెస్త రాజు, కె. విష్ణు హేమంత్ నాయక్, బెస్త శేఖర్, జానకి రాములు ,పవన్ నర్సింహా ,ఈదమ్మల ఆంజనేయులు, అయ్యన్న, ఘనపురం తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు యూనిఫామ్స్ పంపిణీ



**ఘనపురం, సెప్టంబర్ 6 (జనం సాక్షి)**
ఖిల్లా ఘనపురం మండల పరిధి లోని షాపూర్ గ్రామంలో శనివారం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఎన్, ఆర్, ఐ, లు దేశాయి ప్రకాష్ రెడ్డి,శశి కాంత్ రెడ్డిలు యూనిఫామ్స్, సూస్‌లను పాఠశాల ఉపాధ్యాయుల సమక్షంలో అందించారు.

ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మాన్యం గౌడ్ మాట్లాడుతూషాపూర్ ప్రభుత్వ పాఠ శాల విద్యార్థులకు దాదాపు 86వేల విలువ గల రెండు జతల వైట్ డ్రెస్, రెండు జతల బ్లాక్ అండ్ వైట్ షూస్, టై, బెల్టులను దాతలు మా అభ్యర్థన మేరకు విద్యార్థులకు దాతలు అందించటం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

పేద విద్యార్థుల పట్ల దాతలు చూపిన ప్రేమ గొప్పది అని కొనియాడారు. అనంతరం పాఠశాల కు విద్యార్థులకు పూర్వ విద్యార్థులు నవీన్ రెడ్డి, కొండలు, 28 వేల విలువ గల స్మార్ట్ టీవీని ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి పి. జయశంకర్, మామిడి మాడ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు చెన్నప్ప, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామ సెక్రటరీ రవికుమార్, గ్రామస్థులు సామల సత్యన్న, దాదు ఫాష, ఖాదరు ఫాష, గుజ్జుల శాంతయ్య, నరేష్, శ్రీను, ,విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

కలెక్టర్ ప్రత్యేకం గా మాట్లాడారు. పరీక్షలకు ముందుగానే అన్ని అంశా లపై విద్యార్థులు పట్టు సాధించి శత శాతం ఫలితాలు సాధించేలా పరీక్షలకు సిద్ధం కావాలన్నారు. శత శాతం ఫలితాల సాధనకు విద్యార్థులకు సరైన మార్గదర్శనం చేయాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని అన్నారు. తొగరపల్లి ఉన్నత పాఠశాలలో పీఎం శ్రీ కింద స్పోర్ట్స్ మెటీరియల్ కంప్యూటర్లను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని విద్యార్థులకు సూచించారు. కంప్యూటర్ పరిజ్ఞానంపై విద్యార్థులు పట్టు సాధించాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇటీవల నిర్వహించిన మండల స్థాయి క్రీడా పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహు మతులు అందజేశారు. పాఠశాలలో అమల వుతున్న అమ్మ ఆదర్శ పాఠశాల పథక కింద చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్‌ను కలెక్టర్ పరిశీలిం చారు. అనంతరం కలెక్టర్ గ్రామంలోని అంగ న్వాడి కేంద్రాన్ని, బీసీ బాలుర వసతి గృహాన్ని పరిశీలించారు. వసతి గృహంలో విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని, విద్యార్థులకు కాస్మె టిక్ చార్జీలు అందుకున్న తీరును పరిశీలిం చారు. విద్యార్థులకు సరఫరా ఐన బెడ్ షీట్లు, దుప్పట్ల ను కలెక్టర్ పరిశీలించారు. ప్రభు త్వం కల్పిస్తున్న సౌకర్యాలను చదివినయోగం చేసుకొని విద్యార్థులు ఉన్నత విద్యావంతు లుగా క్రమశిక్షణ పౌరులుగా రూపొందాలని కలెక్టర్ ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఈ





కార్యక్రమంలో మండల విద్యాధికారి దశరథ్, ఆత్మ కమిటీ చైర్మన్ వై. ప్రభు అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునికి సన్మానం

**చారకొండ, సెప్టెంబర్ 6 (జనంసాక్షి) :** మండల పరిధిలోని శేరిఅప్పరెడ్డిపల్లి వాసి ప్రశాంత్ కుమార్‌కి ఆయన చేసిన ఉపాధ్యాయ సేవలకు గాను జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా పురస్కారం అందుకున్నారు. గ్రామస్తుల ఆధ్వర్యంలో పాఠశాలలో ఉపాధ్యాయుడు ప్రశాంత్ కుమార్ కి శాలువాతో ఘనంగా సత్కరించారు. కొమ్ము మహేష్, కొమ్ము సురేష్, కొమ్ము అనిల్ కుమార్, ఏలేటి సంతోష్, గోలి ప్రతాప్ పాల్గొన్నారు.

## విజేతలకు ట్రోఫీ అందజేత



**మక్తల్, సెప్టెంబర్ 06 (జనంసాక్షి) :** ధ్యాన్ చంద్ జాతీయ క్రీడా దినోత్సవం పురస్కరిం చుకొని నారాయణపేట జిల్లా యువజన క్రీడా శాఖ ఆధ్వర్యంలో మక్తల్ మండలంలోని ఉన్నత పాఠశాలల మధ్య క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిం చారు. శనివారం ఫైనల్ పోరులో మక్తల్ జెడ్‌పి హెచ్‌ఎస్ బాయ్స్, లిటిల్ యాంగిల్స్ ఇరు జట్ల మధ్య రసవతారంగా మ్యాచ్ జరగగ చివరికి మూ డు పరుగులు తేడాతో జెడ్ పి హెచ్ ఎస్ బాయ్స్ విజయం సాధించింది. రన్నర్స్‌గా లిటిల్ ఏంజెల్ నిలిచింది. అనంతరం మక్తల్ జెడ్ పి హెచ్ ఎస్ బాలుర ఉన్నత పాఠశాల కు ట్రోఫీ అందజేశారు. మ్యాన్ ఆఫ్ ది సిరీస్ రామ్ చరణ్, బెస్ట్ బ్యాట్స్మెన్ మనీ, బెస్ట్ బౌలర్ రామ్ చరణ్ అందజేశారు. ఇరు జట్లను క్రీడా మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి అభిన ందించారు. కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడా అధికారి వెంకటేష్ శెట్టి, రాష్ట్ర ఫైనాన్షియల్ డైరెక్టర్ లక్ష్మీనారాయణ, మార్కెట్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ గణేష్, మాజీ ఎంపీపీ కోళ్ల వెంకటేష్, మున్సిపల్ కమిషనర్ శ్రీరాములు, వాలీబాల్ కోచ్ రాఘవేందర్, పీడీలు విష్ణువర్ధన్ రెడ్డి, ఈశ్వర్ ,నరేష్, రమేష్, భరత్, వివిధ పాఠశాలల ప్రిన్సిపాల్, పిఈటి, పీడీలు పాల్గొన్నారు.



## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు ఘన సన్మానం

**నాగర్ కర్నూల్, సెప్టెంబర్ 6(జనంసాక్షి):** వాసవి క్లబ్ ఫౌండర్ కే.సి గుప్తా జయంతిని పురస్కరించుకొని శనివారం జిల్లా కేంద్రంలోని వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ ఆవరణలో వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఆర్యవైశ్య జర్నలిస్టులను సన్మానించారు. ఇంటర్నేషనల్ మల్టిపుల్ వైస్ ప్రెసిడెంట్ హకీం రాజేష్, 108 ఏ గవర్నర్ మిడిదొడ్డి రాధాకృష్ణ, క్లబ్ అధ్యక్షులు అర్థం సాయికృష్ణ, వనితా క్లబ్ అధ్యక్షురాలు అర్థం లలిత పూర్వపు అధ్యక్షులు కొట్ర బాలాజీ ప్రసంగిస్తూ నిరంతరం అనేక సమస్యలను ఎదుర్కొని జర్నలిస్టులు ప్రజా సమస్యలను ప్రభుత్వానికి వినిపిస్తూ వాటి పరిష్కారంలో క్రియాశీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. అనేక సంవత్సరాలుగా వాసవి క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను ఎప్పటికప్పుడు పత్రికల ద్వారా ప్రజలకు వివరిస్తున్న ఆర్యవైశ్య జర్నలిస్టులను అభినందించారు. కోశాధికారి దయానంద్ వాసవి క్లబ్ వనితా క్లబ్ సభ్యులు జర్నలిస్టులు పాల్గొన్నారు.

## పలు కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి



**రేవల్లి, సెప్టెంబర్ 06 (జనంసాక్షి) :** రేవల్లి మండలంలోని నాగపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు దొడ్డి కురుమయ్య తల్లి ఆకస్మికంగా మరణించడంతో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి నేడు వారి నివాసానికి వెళ్లి పరామర్శించి కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్ని ఇచ్చారు. అదే గ్రామానికి చెందిన గడ్డకరి సునీత వెంకటేష్ ఉప సర్పంచ్ మోటార్ సైకిల్ నుంచి కింద పడినందున వారి నివాసానికి వెళ్లి కలిసి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. అదే గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ ఎండి. మైనుదిన్ ఆకస్మికంగా మరణించడంతో నేడు వారి నివాసానికి వెళ్లి పరామర్శించి కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్ని ఇచ్చారు. అనంతరం గ్రామానికి చెందిన సోషల్ మీడియా జానయ్య మోటార్ సైకిల్ నుండి కింద పడినందున వారి నివాసానికి వెళ్లి కలిసి ఆరోగ్యం గురించి అడిగి తెలుసున్నారు.ఈ కార్యక్రమం లో మాజీ జడ్పీటీసీ భీమయ్య బీఆర్ఎస్ సీనియర్ లీడర్ శివరాం రెడ్డి, మాజీ ఎంపీటీసీ శ్రీశైలం, మాజీ కోప్షన్ ఖాజా, సోషల్ మీడియా నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## నత్తి మల్లేష్‌ను వినాయకుడు చల్లగా చూడాలి

**- సిద్దిపేట బిజెపి జిల్లా అధ్యక్షులు బై రీ శంకర్**



**తూప్రాన్ సెప్టెంబర్ 6(జనం సాక్షి):** జిల్లా నాయకుడు నత్తి మల్లేష్ ముదిరాజును ఆ యురారోగ్యాలు అష్టైశ్వర్యాలతో ఉండాలని వినా యకుని కోరుకుంటున్నట్లు సిద్దిపేట బిజెపి జిల్లా అధ్యక్షులు బైరి శంకర్ తెలిపారు. మనోహరాబాద్ మండలం కాళ్లకల్ వినాయకుని వద్ద నత్త మల్లేష్ ఆధ్వర్యంలో గణపతి హెూమం అన్నదానం నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. గత పది రోజులుగ పూజలు అందుకొని నిమ్మజ్జనంలో ఒడిలోకి సేద తీరుటకు సిద్ధమైన వినాయకుని వద్ద గణపతి హెూమం అన్నదానం నిర్వహించారు. మనోహరాబాద్ మండలం కాళ్ళాకల్ లో మాజీ సర్పంచ్ నత్తి లావణ్య మల్లేష్ ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద మహా హెూమం, గణపతి పూజను పుణ్య దంపతులు కలసి వేద బ్రహ్మానోతములచే నిర్వహించారు. అనంతరం మహా అన్నదాన కార్ర్యమాన్ని నత్తి మల్లేష్ దంపతుల ఆధ్వర్యంలో కొనసాగించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, బీజేపీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ సింగం సత్తయ్య, కార్యకర్తలు, బిజెపి నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎంపీటీసీ ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల




**మక్తల్, సెప్టెంబర్ 6 (జనంసాక్షి)** త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా ఎంపీటీసీ స్థానాలకు సంబంధించి ముసాయిదా ఓటర్ల జాబితాలను శనివారం అధికారులు విడుదల చేశారు. ఈ సందర్భంగా మక్తల్ మండలంలోని సంగంబండ గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద మొత్తం 4194 మందితో కూడిన ముసాయిదా ఓటర్ల జాబితాను పంచాయతీ కార్యదర్శి శారద విడుదల చేశారు. ముసాయిదా ఓటర్ల జాబితా పై అభ్యంతరాల స్వీకరణకు గడువు ఇవ్వడం జరిగిందన్నారు. పోలింగ్ స్టేషన్ల వారీగా స్త్రీలు, పురుషులతో కూడిన ఓటర్ల జాబితాలు అన్ని పంచాయతీ కార్యాలయాల వద్ద అందుబాటులో ఉంటాయని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి జి. బలరాం రెడ్డి, నాయకులు చిన్నారెడ్డి, సిద్ధార్థ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్ట్ లే పాలనగా.. రేవంత్ రెడ్డి సర్కార్

**- బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కురువ పల్లయ్య**



**గద్వాల నడిగడ్డ, సెప్టెంబర్ 6 (జనం సాక్షి)** అక్రమంగా గద్వాల జిల్లా కేంద్రంలోని రైల్వే పోలీస్ స్టేషన్ దగ్గర డబుల్ బెడ్ రూమ్‌ల పంపిణీ కార్యక్రమాన్ని అడ్డుకుంటారనే నెపంతో బీఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కురువ పల్లయ్య ను అరెస్టు చేసి టౌన్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా కురువ పల్లయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంమే నిర్మించి ఇస్తున్నట్లు కాంగ్రెస్ నేతలు ఆర్భాటం. గద్వాల జిల్లా కేంద్రంలో కెసిఆర్ నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఇందిరమ్మ ఇండ్లగా చెప్పుకోవడానికి సిగ్గు అనిపిస్తలేదా కాంగ్రెస్ మంత్రులకు,రంగులు మార్చినంత మాత్రాన ఇందిరమ్మ ఇండ్లు అవుతాయానీ, సొమ్ముకరిది,సోకొకరిది లాగ, మందికి పుట్టిన బిడ్డను-మా బిడ్డ అని చెప్పుకునే ప్రభుత్వం రేవంత్ రెడ్డి సర్కార్ అని అన్నారు. ఈ కార్యక్రమం లో బీఆర్ఎస్వి నాయకులు తదితరులు ఉన్నారు.

## సరితమ్మకు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నేతలు



**మల్దకల్ సెప్టెంబర్ 6 (జనంసాక్షి) :** గద్వాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సరితమ్మ జన్మదిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు అల్వాలరాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం మల్దకల్ మండల పరిధిలోని అమరవాయి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు బికె లక్ష్మన్న,తిమ్మయ్య,ధోని ఆంజనేయులు, రామన్న, బతుకన్న, భాస్కర్, కృష్ణలు కలిసిపూల మొక్క,పెన్నులు, నోటు బుక్కులు అందజేశారు.

## అక్రమ అరెస్టులు చేపించి జిల్లాలో మంత్రులు పర్యటించడం సిగ్గుచేటు

**- బిఆర్ఎస్ గద్వాల నియోజకవర్గం ఇన్చార్జి బాసు హనుమంతు నాయుడు**

**గద్వాల నడిగడ్డ, సెప్టెంబర్ 6 (జనం సాక్షి)** రాష్ట్రంలో దౌర్జన్యపాలన కొనసాగుతుందని, అక్రమ అరెస్టులు చేసి జిల్లాలో మంత్రులు పర్యటించడం సిగ్గుచేటని బిఆర్ఎస్ నాయకుడు బాసు హనుమంతు నాయుడు అన్నారు. గద్వాల నియోజకవర్గంలో మంత్రులు పర్యటన నేపథ్యంలో గద్వాల నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడుని పోలీసులు అర్ధరాత్రి ఆయన నివాసానికి చేరుకొని,హౌస్ అరెస్టు చేసి,నిర్బంధించారు. ఈ సందర్భంగా పోలీసుల తీరుపై బాసు హనుమంతు నాయుడు మండిపడ్డారు.





## సంజీవిని హనుమాన్ ఆలయంలో కుంకుమార్చన

**సంగారెడ్డి, సెప్టెంబర్ 06( జనం సాక్షి)**
పోతిరెడ్డిపల్లి శిల్పా వెంచర్ లోని సంజీవిని హనుమాన్ ఆలయంలో శనివారం కుంకుమార్చన కార్యక్రమం చేపట్టారు. అర్చకులు చంద్రశేఖర శర్మ ఆధ్వర్యంలో నిర్వహించిన కుంకుమార్చన కార్యక్రమానికి కాలనీలోని మహిళలు పెద్ద సంఖ్యలో హాజరైనారు. హనుమాన్ ఆలయం లో ఏర్పాటు చేసిన విఘ్నేశ్వరునికి చివరి రోజు ప్రత్యేక పూజలు నిర్వహించి నిర్వాహకులు నిమజ్జన కార్యక్రమానికి శకటాన్ని సిద్ధం చేశారు.

## గట్ల మల్యాల ఉద్యోగుల సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక ఏకగ్రీవం

**- అధ్యక్షునిగా వర్కోలు లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శిగా మోర మోహన్**





**నంగునూరు, సెప్టెంబరు 6 (జనం సాక్షి) :** సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం గట్ల మల్యాల ఉద్యోగుల సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక (జీఎంఈఏ) ఏకగ్రీవంగా జరిగింది. శుక్రవారం గట్ల మల్యాల ఉద్యోగుల సంఘం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గం ఎన్నిక వివరాలను శనివారం అధికారికంగా ప్రకటించారు. ఈ ఎన్నికల్లో అధ్యక్షునిగా వర్కోలు లక్ష్మయ్య ఉపాధ్యక్షులుగా చిలుక వెంకటయ్య, నోముల లక్ష్మి, ప్రధాన కార్యదర్శిగా మోర మోహన్, కార్యదర్శులుగా అనుమాసు పరమేశ్వర్ రెడ్డి, బి.కవిత, కోశాధికారిగా తిప్పని అశోక్, కార్యవర్గ సభ్యులుగా పి.గోపాల్, ఎల్లారెడ్డి, దుబ్బుదు రాజిరెడ్డి, ఈశ్వర్ రెడ్డి, గౌరవ అధ్యక్షునిగా బెజుగాము వెంకటేశం, గౌరవ సలహాదారులుగా వి.నరసింహారెడ్డి, నోముల లింగం, ఎద్ల వెంకట నరసింహారెడ్డిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు వర్కోలు లక్ష్మయ్య మాట్లాడుతూ గట్ల మల్యాల ఉద్యోగుల సంఘం సభ్యుల సహకారంతో గ్రామాభివృద్ధిలో పాలుపంచుకుంటామని తెలిపారు.

## భారీ వర్షాలకు విద్యుత్తు సరఫరాలో ఇబ్బందులు లేకుండా పునరుద్దరణ

**- టీజీఎస్ సీపీడీసీఎల్ చీఫ్ ఇంజనీర్ బాలస్వామి**

**మెదక్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 6 (జనం సాక్షి):** మెదక్ జిల్లా వ్యాప్తంగా గత నెలలో నాలుగు రోజుల పాటు భారీ వర్షాల కారణంగా విద్యుత్తు సరఫరాలో అధికారులు, సిబ్బంది నిరంతరం శ్రమించి ఎలాంటి ఇబ్బందులు లేకుండా పునరుద్దరణ చర్యలు చేపట్టారని ఈ విషయంలో వారు వర్షాన్ని సైతం లెక్క చేయకుండా విధులు నిర్వర్తించడం అభినందనీయమని పదకొండు ఉమ్మడి జిల్లాలకు చెందిన టీజీఎస్ సీపీడీసీఎల్ చీఫ్ ఇంజనీర్ బాలస్వామి అన్నారు. శనివారం జిల్లా కేంద్రమైన మెదక్ పట్టణంలోని ఎస్ఈ కార్యాలయంలో విద్యుత్తు శాఖ జిల్లా ఎస్ఈ నారాయణ నాయక్ అధికారులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చీఫ్ ఇంజనీర్ బాలస్వామి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఆగస్టు 26వ తేదీ నుంచి 30వ తేదీ వరకు నాలుగు రోజులపాటు భారీ వర్షాలు కురిసిన నేపథ్యంలో జిల్లా పరిధిలో మొత్తం 115 గ్రామాలకు విద్యుత్తు సరఫరా నిలిచిపోగా అధికార యంత్రాంగం వెంటనే స్పందించి ఇరవై నాలుగు గంటల్లోపే 110 గ్రామాలకు విద్యుత్తును పునరుద్దరించారని తెలిపారు. ఈ విషయంలో ఎస్ఈ స్థాయి నుంచి కింది స్థాయి సిబ్బంది వరకు తమ బాధ్యతలను నిర్వర్తించారని కొనియాడారు. ఈ సమావేశంలో మెదక్ ఎస్ఈ నారాయణ నాయక్, మెదక్, తూప్రాన్ డీఈలు చాంద్‌బాషా, గరుత్మంతరాజు, టెక్నికల్ డీఈ శ్రీనివాస్ విజయ్, ఏడీఈ మోహన్ బాబు, ఏఈ నవీన్ తదితరులు పాల్గొన్నారు.



# వినాయక నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు పూర్తి

**- మహబూబ్ సాగర్ చెరువు కట్టపై పటిష్ట భద్రత**
**- భక్తులకు అందుబాటులో తాగునీరు, వైద్య సౌకర్యం**
**- జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య**





**సంగారెడ్డి సెప్టెంబర్ 06( జనం సాక్షి)**
వినాయక నిమజ్జనం కోసం ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్టు జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య పేర్కొన్నారు. శనివారం సాయంత్రం సంగారెడ్డి మహబూబ్ సాగర్ చెరువు వద్ద వినాయక నిమజ్జనం ఏర్పాట్లు కలెక్టర్ సంగారెడ్డి ఆర్డీఓ రవీందర్ రెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వినాయక నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అవసరమైన అన్ని రకాల జాగ్రత్త చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. మండల కేంద్రాల్లో వున్న చెరువుల వద్ద, గ్రామీణ ప్రాంతాల్లో చెరువులవద్ద భద్రత ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. మహబూబ్ సాగర్ చెరువు కట్టపై తిరుగుతూ వినాయక నిమజ్జనానికి చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. వినాయక నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా అవసరమైన అన్ని చర్యలు చేపట్టినట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. శాఖల అధికారులు, పోలీసు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీటీసీ,జడ్పిటిసి ముసాయిదా ఓటర్ జాబితా విడుదల



**మల్దకల్ సెప్టెంబర్ 6 (జనంసాక్షి)**
జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఎంపీటీసీ, జడ్పిటిసి ముసాయిదా ఓటర్ జాబితా అధికారులు విడుదల చేశారు. మండలంలోని 15 ఎంపీటీసీలు 78 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు.ఓటర్ల ముసాయిదా జాబితా పై ఈనెల 8 తేదీన సమావేశాలు నిర్వహించి, 9న అభ్యంతరాలు స్వీకరణ పరిష్కారం, 10 తేదీన తుది ఓటర్ జాబితా ప్రదర్శించనున్నారు. కార్యక్రమంలో సూపరింటెంట్ పెద్ద నరసన్న,సీనియర్ అసిస్టెంట్ సూర్య ప్రకాశ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలి

**- బిజెపి రాష్ట్ర నాయకులు ధారా సింగ్**



**చిన్నంబావి సెప్టెంబర్ 6 జనం సాక్షి**
అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని బిజెపి రాష్ట్ర నాయకులు ధారా సింగ్ డిమాండ్ చేశారు. చిన్నంబావి మండల కేంద్రంలోని కొప్పునూరు గ్రామంలో బిజెపి పార్టీ మండల అధ్యక్షులు బొగ్గు కురుమయ్య ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబాలకి ఇండ్లు అందడం లేదని కొప్పునూరు గ్రామపంచాయతిలో తిరిగి తెలుసుకున్నారు. బిజెపి రాష్ట్ర నాయకులు ధారాసింగ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేద కుటుంబాలకు చెందిన అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇళ్లను ఇవ్వలేదని, నిరుపేద కుటుంబాల ఇంటింటికి తిరిగి వాళ్ళ దీన స్థితి గతులను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు కురువ చిన్నమల్లయ్య, మండల మోర్చా అధ్యక్షులు కత్తి జానీ, మండల నాయకులు ఉగ్ర నరసింహ, మేకల చెన్నయ్య, గోపి నాయుడు, సాయి ప్రణీత్, గణేష్ రెడ్డి, జింకల కిరణ్ కుమార్ హరికాంత్, రంజిత్, రామకృష్ణ, జగన్ బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి బీజేపీ రాష్ట్ర నాయకులు ధారా సింగ్ ఆర్థిక సహాయం

**చిన్నంబావి సెప్టెంబర్ 6 జనం సాక్షి :** చిన్నంబావి మండలంలోని పెద్ద దగడ గ్రామానికి చెందిన పోతుగంటి స్వాములు అనారోగ్యంతో మృతి చెందారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర నాయకుడు ధారా సింగ్ గ్రామానికి చేరుకుని మృతుని కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇస్తూ, అంత్యక్రియల నిమిత్తం ఆర్థిక సహాయం అందజేశారు. మృతునికి పూలమాల అర్పించి నివాళులర్పించిన ధారా సింగ్, బాధలో ఉన్న కుటుంబానికి ధైర్యం చెప్పి అన్ని విధాలుగా అండగా ఉంటానని తెలిపారు. బీజేపీ నాయకులు గోపాల్ నాయుడు, బొగ్గ కురుమయ్య, మేకల చెన్నయ్య, కత్తి జానీ, ఉగ్ర నరసింహ, జింకల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.





## వైభవంగా శ్రీకృష్ణ శోభాయాత్ర

**శ్రీరంగాపూర్ సెప్టెంబర్ 6 (జనం సాక్షి) :** శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా నిర్వహించిన శోభాయాత్రలో సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించిన చిన్నారులకు శనివారం బహుమతులు అందజేశారు. శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని శ్రీ గాయత్రి విద్యాలయం, ఆదర్శ విద్యాలయం కరస్పాండెంట్లు (గంగాధర్ యాదవ్, జయకృష్ణ)లను శాలువాలతో సన్మానించడం జరిగింది. శ్రీకృష్ణ శోభాయాత్రలో సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్న విద్యార్థులకు దాత, సంఘం గౌరవ అధ్యక్షులు నక్క భాస్కర్ ఇప్పించిన నోటు పుస్తకాలు, పెన్నులు అందజేశారు. సంఘం బాధ్యులు, సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గంజాయి తాగుతూ ఇద్దరు వ్యక్తుల అరెస్ట్




**చేర్యాల సెప్టెంబర్ 06 (జనంసాక్షి) :** గంజాయి తాగుతూ అమ్మడానికి ప్రయత్నిస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు చేర్యాల సీఐ ఎల్. శ్రీను శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. చేర్యాల పట్టణానికి చెందిన బొడ్డు చందు, చుంచనకోట గ్రామానికి చెందిన పొన్నబోయిన పవన్ లు నిందితులు ఇద్దరు కలిసి చేర్యాల పట్టణంలో లక్ష్మీ నరసింహ స్వామి టెంపుల్ వెనుకాల గంజాయి అమ్మడానికి ప్రయత్నిస్తున్నారని నమ్మదగిన సమాచారం మేరకు సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు, చేర్యాల పోలీసులు వెళ్లి రైడ్ చేసి పై నిందితున్ని పట్టుకొని విచారించగా హైదరాబాద్‌లో గుర్తుతెలియని వ్యక్తి నుండి కొనుగోలు చేసుకుని తెచ్చినామని తెలిపారు. నిందితుల నుండి గంజాయి, సెల్ ఫోన్లు, స్వాధీనం చేసుకునిపై నిందితులను అరెస్టు చేసి జ్యుడిషియల్ రిమాండ్ కు పంపించారు. ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ అధికారులు చేర్యాల సీఐ శ్రీను మాట్లాడుతూ.. ఎవరైనా గంజాయి అమ్ముతున్నట్లుగా ఉంటే డయల్ 100, సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీస్ అధికారుల నెంబర్లు 87126 67445,8712667446, 8712667447లకు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో చేర్యాల ఎస్ఐ వేముల నవీన్, టాస్క్ ఫోర్స్ పోలీసులు, చేర్యాల పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా గణనాధుని నిమజ్జనం



**చేర్యాల సెప్టెంబర్ 06 (జనంసాక్షి) :** వినాయకచవితి పండగ నుంచి తొమ్మిది రోజులనుండి పూజలందుకుంటున్న గణపతి విగ్రహాల నిమజ్జన కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు. చేర్యాల పట్టణ,మండల పరిధిలోని గ్రామాలలో కొలువుదీరిన గణనాథుని విగ్రహాలను పురవీధుల్లో ఉరేగిస్తూ,బ్యాండ్ శబ్దాల మధ్య పెద్దలు, ఆడవారు,యువకులు, చిన్నారులు డ్యాన్సతో హోరెత్తిస్తూ రాత్రి వరకు గణపతి విగ్రహాలను ఉరేగించిన అనంతరం భక్తిశ్రద్ధలతో నిమజ్జనం చేశారు.

**నిమజ్జనోత్సవంలో కదంతొక్కిన శివన్న సైన్యం**



**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**
నారాయణపేట జిల్లా కేంద్రంలోగణేష్ నిమజ్జన ఉత్సవాల్లో డిసిసి మాజీ అధ్యక్షుడు శివకుమార్ రెడ్డి శివన్న సైన్యం కదం త్రొక్కుతూ ఊరేగింపు సజావుగా సాగేలా కృషి చేశారు. చివరి రోజు తిలకించేందుకు వచ్చిన జనాన్ని ఆకట్టుకునేలా అలంకరణలతో ఆకర్షణీ యగా తీర్చిదిద్దిన గణనాథులను శోభ యాత్ర గణేష్ మార్క్‌లో పండుగ వాతావరణంతో నిమజ్జనానికి కొండారెడ్డిపల్లి గంగమ్మ ఒడి చెరువు రూట్ పట్టి బయలు దేరిన శోభయాత్ర భక్తులను కదం తొక్కి "శోభయాత్ర వాక్"తో ముందుకు నడిపిస్తూ "అందరూ బాగుండాలి– అందులో మనం ఉండాలంటూ... శివన్న సైన్యం ప్రోత్సాహం అందిస్తూ కదం తొక్కడం విశేషం. శోభయాత్ర రూట్‌లోనే.. శివన్న సైన్యం సభ్యుడైన వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బండి వేణుగో పాల్ సతీమణి మాజీ కౌన్సిలర్ బండి నవనీత జన్మదినాన్ని తెలుసుకున్న శివన్న సైన్యం టీం సభ్యుడు గణేష్ మార్గ్ లో ఉన్న వడ్డే భాస్కర్ ఇంట్లో ఘనంగా శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సైన్యం టీం సభ్యులైన కురువ మనోజ్, మసీ పవన్, గడ్డం వినోద్, కోయిలకొండ మనోజ్, షీల హర్షవర్ధన్ రెడ్డి వడ్డే అనిల్, భాస్కర్, జాజాపూర్ క్రాంతి పాల్గొన్నారు.

**గణేష్ నిమజ్జన శోభయాత్రకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు**
**- సిఐ రామ్ లాల్**

**మక్తల్, సెప్టెంబర్ 06 (జనంసాక్షి)**
గణేష్ నిమజ్జనం పూర్తయ్య వరకు పోలీసులు, సిబంది అప్రమత్తంగా ఉండాలని, గణేష్ శోభయాత్రకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని మక్తల్ సిఐ రామ్ లాల్ తెలిపారు. మక్తల్ మండల కేంద్రంలో గణేష్ శోభయాత్ర, నిమజ్జనం సందర్భంగా బందోబస్తుకొచ్చిన పోలీసు అధికారులు సిబ్బందికి స్థానిక పోలీస్ స్టేషన్లో మక్తల్ సిఐ రామ్ లాల్ భద్రతాపరమైన సూచనలు చేశారు. ఈ సందర్భంగా మక్తల్ సిఐ బందోబస్తు ఏర్పాటుపై పలు సూచనలు చేశారు. యస్ఐలు భాగ్యలక్ష్మి రెడ్డి, అశోక్ బాబు, రేవతి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



**పేటలో ప్రశాంతంగా ముగిసిన గణేష్ నిమజ్జనం**
**- ఊపిరపీల్చుకున్న పోలీసులు**
**- పటిష్ట బందోబస్తు**



**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**
ఎంతో ప్రతిష్టా త్మకమైన నారాయణపేట గణేష్ నిమజ్జనం ఉత్సవాలు ప్రశాంతంగా ముగిశాయి. ఎలాంటి అవాంచనీయ సంఘటనలకు తావివ్వకుండా భక్తులు భజనలు, కోలాటాలు నృత్యాలు చేస్తూ భక్తి శ్రద్ధలతో వినాయకుడిని నిమజ్జనం చేశారు. ఎస్పి యోగేష్ గౌతం ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. ప్రజలు అత్యవసర సమయంలో పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ కు 8712670399కి లేదా డయల్100కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని ఎస్పీ తెలిపారు. సీసీ కెమెరాలను పర్యవేక్షిస్తున్న మహిళా ఎస్సై శిరీష,ఎచ్ సి, రాములు, ఐటీ కోర్ శ్రీనివాసులు, తిలక్, గోవర్ధన్, తదితరులు ఉన్నారు. ఎట్టకేలకు నిమజ్జనం శోబాయాత్ర ప్రశాంతంగా జరగడంతో పోలీసులు ఊపిరపీల్చుకున్నారు.

**అట్టహసంగా పూజలు .. గణపయ్య కు వీడ్కోలు**



**పాపన్నపేట, సెప్టెంబర్ 6 (జనంసాక్షి) :**
మండల పరిధి లోని కొత్తపల్లి గ్రామంలో నెలకొల్పిన భారీ వినాయక విగ్రహాన్ని నిమజ్జనం చేశారు. శ్రీ వరసిద్ధి వినాయక యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపయ్యకు తొమ్మిది రోజులు విశేష పూజలు జరిగాయి. లడ్డు కు వేలంపాట నిర్వహించగా రూ. 61.000 లకు టప్ప భూమేష్ కైవసం చేసుకున్నారు.

**గణేష్ లడ్డు దక్కించుకున్న ముచ్చర్ల జనార్దన్ రెడ్డి**
**– రికార్డ్ స్థాయిలో 2,92 లక్షలు పలికిన గణేశ్ లడ్డు వేలం**

**ఉర్కొండ సెప్టెంబర్ 6 , (జనం సాక్షి) :** మండలంలోని ముచ్చర్లపల్లి గ్రామంలో వినాయక చవితి నిమజ్జనం సందర్భంగా నిర్వహించిన లడ్డు వేలం పాటలో 2, 92 లక్షల రూపాయలు రికార్డ్ ధర పలికి మండలం లోనే సరికొత్త రికార్డును నెలకొల్పింది. నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకోండ మండలం ముచ్చర్లపల్లి గ్రామంలో హనుమాన్ దేవాలయం ఆవరణలో తొమ్మిది రోజుల పాటు అంగరంగ వైభవంగా పూజలు అందుకొన్న వినా యకుని లడ్డు వేలం పాటలో హెూరాహెూరీగా జరిగిన వేలం పాటలో అత్యధికంగా2,92,116 రూపాయలకు కబడ్డీ అసోసియేషన్ జిల్లా చైర్మన్ బీజేపీ రాష్ట్ర నాయ కులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి లడ్డుని కైవసం చేసుకు న్నారు. 2024లో రెండు లక్షల 86వేల 116కు ముచ్చర్ల ధర్మేందర్ రెడ్డి దక్కించుకున్నారు. 2023లో ముచ్చర్ల జనార్దన్ రెడ్డి 2, 61 116 దక్కించుకోవడం విశేషం. వేలంపాటలో





లడ్డును కైవసం చేసుకున్న ముచ్చర్ల జనార్దన్ రెడ్డి కుటుంబ సభ్యులకు హనుమన్ దేవాలయ ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామస్తులు ఘనంగా సన్మానించారు.

**గణపతి లడ్డు .. రూ. 1 లక్ష**

**పాపన్నపేట, సెప్టెంబర్ 6 (జనంసాక్షి):** అ గ్రామంలో లడ్డు వేలం పాట హెూరాహెూరీగా సాగి అత్యధిక ధర పలికింది. మండల పరిధి లోని నార్సింగి గ్రామంలో పాత హనుమాన్ ఆలయం వద్ద ఏర్పాటు చేసిన గణపయ్యకు 11 రోజులు విశేష పూజలు జరిగాయి. శనివారం లడ్డును వేలం పాట నిర్వహించగా రూ. 1.00.001 లకు ఒక లక్ష ఒక రూపాయలకు అదే గ్రామానికి చెందిన ధారబోయిన రమేష్ కైవాసం చేసుకున్నారు. గాంధీ యువజన గణేష్ మండలి సభ్యులు మండపంలో ఆయనకు శాలువాతో ఘనంగా సత్కరించి లడ్డుని అందజేశారు .

**లక్ష 41,000 పలికిన ఆర్యవైశ్య సంఘం లడ్డు**



**తూప్రాన్ సెప్టెంబర్ 6( జనం సాక్షి):**
వినాయక నవరాత్రి ఉత్సవాలు తుఫాన్లు ఘనంగా జరుగుతున్నాయి. ఆర్ఎస్ఎస్ సంఘం ఆధ్వర్యంలో ప్రతిచించిన వినాయక విగ్రహ వద్ద గల వినాయక లడ్డు వేలు పాట నిర్వహించగా నాగిల్ల లక్ష 41 వేలకు వేలంపాట పాడి నాగిళ్ల రాజు దక్కించుకున్నారు. అత్యధిక లడ్డుకు అత్యధిక వేలం పాట పాడిన రాజును వైశ్య ప్రముఖులు అభినందించారు. వైశ్య సంఘం అధ్యక్షులు కోవూరు శ్రీనివాస్, కుమార్ సిద్ది రాములు,మహిళా సంఘం అధ్యక్షురాలు గబ్బుల సంతోష తదితరులు పాల్గొన్నారు.

**రాజా గారి బంగ్లా వినాయకుని లడ్డువేలం 8 లక్షల116**
**- నిమజ్జనం కు బారులు తీరిన గణనాథులు**

**వనపర్తి బ్యూరో సెప్టెంబర్ 6 జనంసాక్షి**
వినాయక చవితి పండుగను పురస్కరించుకొని వాడ వాడల్లో, గ్రామ గ్రామాల్లో కొలువుదీరి ప్రత్యేక పూజలు అందుకొని శుక్రవారం నుంచి శనివారం వరకు నిమజ్జనం కోసం బారులు తీరాయి. వినాయక చవితి పర్వదినం పురస్కరించుకొని వనపర్తి జిల్లాలోని పలు పట్టణాలలో గ్రామాల్లో వార్డులలో తొమ్మిది రోజుల పూజలు అందుకొని భక్తిశ్రద్ధల నడుమ గణనాథులకు ప్రతిరోజు రకరకాల ప్రసాదాలతో వినూత్నమైన రీతిలో భక్తులు సేవ చేసుకున్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలో రాజా గారి బంగ్లా ముఖద్వారం దగ్గర ఏర్పాటు చేసిన గణనాథుని విగ్రహం తోపాటు లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన రుద్రాక్ష గణనాథులు ప్రత్యేక ఆకర్షణంగా నిలిచాయి. ఇదిలా ఉండగా వనపర్తి చరిత్రలోనే రాజా గారి బంగ్లా దగ్గర ఏర్పాటు చేసిన వినా యకుని దగ్గర లడ్డువేలం 8 లక్షల 116 లకు పట్టణం లోని జగదాంబ జ్యువెలర్స్ యజమాని సొంతం చేసుకు న్నారు. భక్తులు గణనాథుల నిమజ్జన శోభయాత్రలో భక్తిశ్రద్ధల మధ్య బ్యాండ్ మేళాలతో భజన కోలాటాలతో గణనాథుని హరహర ధనులతో పట్టణాలు గ్రామాలు మారు మోగాయి . పోలీసులు ముందస్తు జాగ్రత్తగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు కట్టుదిడ్డమైన బందోబస్తు ఏర్పాటు చేశారు.





## కబడ్డీలో పాపన్నపేట విజేత

**పాపన్నపేట, సెప్టెంబర్ 6 (జనంసాక్షి):** కబడ్డీలో పాపన్నపేట విద్యార్థులు సత్తా చాటారు. పాపన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదా నంలో 3 రోజులు ఎస్జీఎఫ్ క్రీడా పోటీలను ఘనంగా నిర్వహించారు. శనివారం ముగింపు సమావేశానికి ఎంఈవో హాజరై మాట్లాడారు. నేటి ఓటమి రేపటి గెలుపుకు నాంది అని,క్రీడ పోటీలలో గెలుపోటములు సహజమని ఆయన అన్నారు. ఖోఖోలో కుర్తివాడ ప్రథమ స్థానం సాధించింది. విజేతలకు బహుమ తులు అందజేశారు. ప్రధానోపా ధ్యాయులు మహేశ్వర్,పీడీలు, నరేష్,మహిపాల్, రాజేందర్, రమేష్, ప్రభాకర్, రూపేందర్,ప్రసాద్ పాల్గొన్నారు.

## పేదల పక్షపాతి మోడీ ప్రభుత్వం



**చేర్యాల (జనంసాక్షి) సెప్టెంబర్ 06 :** చేర్యాల మండల కేంద్రంలో బిజెపి చేర్యాల మండల అధ్యక్షులు వడ్లకొండ సంజీవులు గౌడ్ ఆధ్వర్యంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. జిఎస్టి 18శాతం నుండి 8శాతం వరకు తగ్గించి ప్రతి నిత్యం పేదల పక్షాన మోడీ ప్రభుత్వం ఉంటుందని మరోసారి రుజువు చేశారని బిజెపి మండల అధ్యక్షులు వడ్లకొండ సంజీవులు గౌడ్, బిజెపి పట్టణ అధ్యక్షులు కర్క తిరుపతి రెడ్డి అన్నారు. బిజెపి రాష్ట్ర నాయకులు బూరుగు సురేష్ గౌడ్ గారు ,బీజేవైఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొంగోని సురేష్ గౌడ్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ నర్ర మహేందర్ రెడ్డి, బిజెపి జిల్లా కార్యదర్శి కాశెట్టి పాండు, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి తౌట బాలరాజు, నాయకులు మన్నె సత్య వర్ధన్, పట్టణ ప్రధాన కార్యదర్శి పంగ సిద్దిలింగం, మడికొండ శ్రీనివాసరావు, ఆవుషేర్ల నరసింహులు, కుర్రారం బాల నర్సయ్య, బిజెపి మండల కార్యదర్శి పోలోజు రవి చారి, బీజేవైఎం మండల అధ్యక్షులు లక్ష్మీపతి, వెలుగల వినయ్ కుమార్, బూత్ అధ్యక్షులు నిమ్మ లక్ష్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అందుకున్న యండి శాలం




**మానవపాడు, సెప్టెంబర్ 06 (జనం సాక్షి) :**
విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేసే ప్రతి ఉపాధ్యాయుడు కీలక మని ఎంఈఓ శివప్రసాద్ అన్నారు. శనివారం మానవపాడు మండల పరిషత్‌లో ఉత్తమ మండల ఉపాధ్యాయు లకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఉపా ధ్యాయుడు భవిష్యత్ తరాలకు ఉపయోగకరంగా ఉండే విధంగా పాఠ్యాంశాలను బోధించాలని సూచించారు. అనంతరం ఉత్తమ ఉపా ధ్యాయుడు ఎంపికైన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించుకున్నారు.



# కాంగ్రెస్‌లో చేరిన నాగపూర్ గ్రామ బీఆర్ఎస్ నాయకులు

**- కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి**

**రేవల్లి, సెప్టెంబర్ 06 (జనంసాక్షి)**

ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ చేస్తున్న పనులకు సంక్షేమ పథకాలకు ఆకర్షించి రేవల్లి మండలంలోని నాగపూర్ గ్రామానికి చెందిన15 మంది బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు రేవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాడల పర్వతాలు, ఉమ్మడి గోపాల్ పేట్ మండల ఇన్చర్జ్ సత్యశీలారెడ్డి ఆధ్వర్యంలో వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి సమక్షంలో పెద్దమందడి మండలంలోని మంగంపల్లి గ్రామం లో ఎమ్మెల్యే నివాసంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే మేఘారెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో దుర్భర పరిస్థితులు ఎదుర్కొన్నామని నేడు ఇందిరమ్మ రాజ్యంలో అందరితో కలిసి పని చేయాలని ఇష్టంతో కాంగ్రెస్ పార్టీలో చేరినట్టు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు వేణు, చెన్నకేశవులు, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# స్నేహితుడి కుటుంబానికి ఆర్థికసాయం



**చేర్యాల సెప్టెంబర్ 06 (జనంసాక్షి) :** వీరన్నపేట గ్రామ పంచాయతీలో పనిచేసిన గూడెపు బిక్షపతి ఆకస్మిక మరణంతో వారి కుటుంబం తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలిసి, వారి కొడుకు భాస్కర్ పదో తరగతి 2012 - 13 స్నేహితులు కలసి రూ.10,000 ఆర్థిక సహాయాన్ని అందజేసి స్నేహితుడికి అండగా నిలిచారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు మాట్లాడుతూ.. భాస్కర్ స్నేహితులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# పూడూరును రూరల్ మండలంగా ప్రకటించాలి

**- మంత్రులకు పెద్ద అచ్చన్న గౌడ్ వినతి**

**గద్వాల నడిగడ్డ, సెప్టెంబర్ 6 (జనం సాక్షి) :** జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల మండల పరిధి లోని పూడూరు గ్రామంను రూరల్ మండలంగా ఏర్పాటు చేయాలని శనివారము గద్వాలకు వచ్చిన మంత్రులకు వినతి పత్రం అందజేసినట్లు పూడూ రుకు చెందిన పెద్ద అచ్చన్న గౌడ్ తెలిపారు. గద్వాల పట్టణంలో ఇందిరమ్మ డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఓపెనింగ్ చేయుట కొరకు రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, మత్స్యశాఖ మంత్రి వాకిటి శ్రీహరికి వినతి పత్రాలు అందజేసినట్లు ఆయన తెలిపారు. గద్వాలలో డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ప్రారంభం చేసి తదుపరి మాజీ జెడ్పీ చైర్ పర్సన్ సరిత పుట్టిన దినాన్ని శుభాకాంక్షలు తెలపడానికి సరిత ఇంటికి రావడం జరిగిందనీ, అక్కడ మం డల సాధన కమిటీ కన్వీనర్ ఎస్ పెద్ద అచ్చన్న గౌడ్ ముగ్గురు మంత్రులకు గద్వాల జిల్లాలోని అతిపెద్ద మండలం గా ఉన్న గద్వాల మండలాన్ని అర్బన్ మండలం, ఒకటి రూరల్ మండలం పూడూరు గ్రామాన్ని మండలం చేయాలని అయినప్పటికీ ఇంకా పెద్ద మండలం గానే ఉంటుందనీ, ప్రజల యొక్క ఆకాంక్షలు వారి అవసరాలు ఎన్నాళ్ళ నుంచో మండల వ్యవస్థ ఏర్పడినప్పటి నుంచి పూడూరు మండలం కావాలని గద్వాల రెవెన్యూ డివిజన్లోని అతిపెద్ద రెవెన్యూ గ్రామమైన పూడూరు గ్రామం మండల వ్యవస్థ నాడే మండలం కావలసినది కొన్ని కారణాల వల్ల కాలేదనీ, మంత్రులు, గద్వాల ఇన్చార్జిలు మీరు తక్షణమే పూడూరు మండలాన్ని ఏర్పాటు చేయాలని మండల ప్రజలు పెద్ద అచ్చన్న గౌడ్ మంత్రుల కోరారు.



# అంకిత భావానికి లభించిన గుర్తింపు

**- జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా అంక్షాపూర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు**
**- అవార్డు స్వీకరించిన కత్తుల రాంరెడ్డి**

**నంగునూరు, సెప్టెంబరు 6 (జనం సాక్షి)**

అంకితభావంతో పనిచేస్తే గుర్తింపు లభిస్తుంది. చిత్తశుద్ధితో విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషిచేసిన సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం అంక్షాపూర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కత్తుల రాంరెడ్డి అందుకున్న జిల్లాస్థాయి ఉత్తమ ఉపా ధ్యాయ పురస్కారమే ఇందుకు నిదర్శ నం. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా శనివారం సిద్దిపేటలో ఎమ్మెల్సీ మల్క కొమురయ్య, ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, జిల్లా కలెక్టర్ హైమావతి జిల్లా విద్యాధికారి ఎల్లెంకి శ్రీనివాసరెడ్డి చేతుల మీదుగా సన్మానం అందుకు న్నారు. ఏ పాఠశాలలో పనిచేసిన విద్యార్థుల సర్వ తో ముఖాభి వృద్ధికి కృషి చేస్తూ రావడం రాంరెడ్డి ప్రత్యేకత. నంగునూరు మ ండలం రామచంద్రా పురం గ్రామంలో ఉద్యోగంలో నియమితులైన రాంరెడ్డి అక్కడి బుడగజంగాలకు చెందిన పిల్లల చదువుపై శ్రద్ధ వహించారు. తరువాత మగ్దుంపూర్ ప్రాథమిక పాఠశాల లో వెనుకబడిన విద్యార్థుల ప్రగతి కోసం శ్రమించారు. అంక్షాపూర్ ప్రాథమిక పాఠశాలకు 2018లో బదిలీపై వచ్చి ప్రధానోపాధ్యాయునిగా బాధ్యతలు చేపట్టారు. అంక్షాపూర్ గ్రామంలో విద్యార్థుల తల్లిదండ్రులకు భరోసా కల్పించి ప్రైవేటు పాఠశాలకు వెళ్లే



విద్యార్థులను పూర్తిగా ప్రభుత్వ పాఠశాలలో చేర్పించారు. దీంతో విద్యార్థుల సంఖ్య 40 నుండి 90 కి పెంచడం జరిగింది. దాతల సహకారంతో పాఠశాలను అభివృద్ధికి చేశారు. పాఠశాల విద్యను అభ్యసించే విద్యార్థులందరికీ టైం బెల్టులు అందించారు. మన ఊరు మనబడి పథకం కింద రూ.48 లక్షలలతో మూడు తరగతి గదులను నిర్మించారు. ఈ పాఠశాలలో ప్రాథమిక విద్యను అభ్యసించిన పదిమంది విద్యార్థులు బాసర ట్రిపుల్ ఐటీలో సీట్లు పొందడం గమనార్హం. గత ఏడాది ఈ పాఠశాల విద్యార్థి నవోదయ విద్యాలయంలో సీటు పొందాడు. పచ్చని చెట్లను పెంచి పాఠశాలను చూడ ముచ్చ టగా తయారు చేశారు మాజీ సర్పంచ్ సహకా రంతో పాఠశాల విద్యార్థులకు స్నాక్స్ అందిం చారు. పాఠశాల ఉపాధ్యాయులు రాజిరెడ్డి, నారాయ ణ రెడ్డి గారి సహకారంతో విద్యార్థుల సర్వతోముఖా భివృద్ధికి కృషి చేస్తున్నారు. విద్యార్థుల వ్యక్తిగత పరిశు భ్రతలో భాగంగా ప్రతిరోజు చేతుల పరిశుభ్రత కార్యక్రమం లో శానిటైజర్ వినియోగిస్తుం డడం విశేషం. గత సంవత్సరము పాఠశాలలోని నిరుపేద విద్యార్థుల కు నోటు పుస్తకాలు అందించారు. విద్యా ప్రమాణాల పెంపుదల కోసం రెండవ శనివారం, ఆదివారం కూడా పాఠశాలలో పని చేశారు. ప్రతిరోజు ఉదయం సాయంత్రం ప్రత్యేక తరగతులను నిర్వహించారు.

# నేత్రదానం... ఇద్దరి జీవితాలకు వెలుగు

**- ఇద్దరికీ చూపును ప్రసాదించిన బందిగే మల్లప్ప - జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ లయన్ నటరాజ్**





**జడ్చర్ల, సెప్టెంబర్ 6 (జనంసాక్షి):**
మరణాంతరం మీరు చేసే నేత్రదానం ఇద్దరి జీవి తాలలో వెలుగులు నింపుతుందని ఇండియన్ రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ లయన్ నటరాజ్ పేర్కొన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ బంగ్లా విద్యుత్ సమీపంలో హనుమాన్ నగర్ కాలనీకి చెందిన బందిగే మల్లప్ప (91) అనారోగ్యంతో మరణించారు. మల్లప్ప మర ణాంతరం నేత్రాలు దానం చేయాలనే అతని కోరిక మేరకు వారి చిన్న కుమారుడు సురేష్ (నమస్తే తెలంగాణ, ఫోటోగ్రాఫర్), అతని కుటుంబ సభ్యులు రామచందర్, బాలమని, విజయ నిర్మల, సుజాతలో వెంబడే జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ లయన్ నటరాజ్ సమాచారం అందించారు. ఈ మేరకు లయన్ నటరాజ్ ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి టెక్నీషియన్ ప్రశాంత్ సహకారంతో సత్వరమే చేరుకొని మల్లప్ప కార్నియాను సేకరించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ధృవీకరణ పత్రం అందించారు. అనంతరం లయన్ నటరాజ్ మాట్లా డుతూ ఇప్పటివరకు జిల్లాలో 211 మంది మందితో కార్నియా సేకరించడం జరిగిందని, దాంతో 422 మందికి చూపు కల్పించారని తెలిపారు .లైన్స్ క్లబ్ తరఫున కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. నేత్రదానం చేయాలనుకునే వారు రెడ్ క్రాస్ చైర్మన్ నటరాజ్‌ను చరవాణి నెంబర్: 9666900900లో సంప్రదించాలని కోరారు.

# ఘనంగా శ్రీ అనంతపద్మనాభ స్వామి వ్రతం

**మల్దకల్ సెప్టెంబర్ 6 (జనంసాక్షి)**



మండల కేంద్రంలోని అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడు ఆదిమద్యాంతరహితుడు మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో స్వయంభుగా వెలసిన శ్రీ అనంత పద్మనాభ స్వామి వ్రతం శనివారం ఘనంగా నిర్వ హించారు. ప్రతి ఏటా శ్రీ అనంతపద్మనాభ స్వామి వ్రతం నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో సత్య చంద్రా రెడ్డి తెలిపారు. ఉదయం శ్రీ తిమ్మప్ప స్వామికి పంచామృత అభిషేకం అనంతరం శ్రీ అనంత పద్మనాభ స్వామి వ్రతం, తోర పూజ మంగళ హార తులు నిర్వహించారు. ఆలయ అర్చకులు మధు సూదన్ చారి, రమేష్ చారి, రవి, శేషదా శవంశీయులు దిరేంద్ర దాస్ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్వారీ అరవింద రావు, చంద్ర శేఖర్ రావు,బాబురావు తది తరులు పాల్గొన్నారు. ఆలయ వ్యవస్థాపక వంశీ యులు శ్రీకృష్ణ మాన్య పట్వారి ప్రహ్లాద రావు జన్మ దిన సందర్భంగా దేవాలయంలో అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గిరిశాచల భజన భక్తి మండలి వారి ఆధ్వర్యంలో భజన,సంకీర్తనలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రసాద చారి, తిమ్మప్ప, సోమన్న, రఘు తదితరులు పాల్గొన్నారు.

# 8న ఎమ్మెల్యేల కార్యాలయాల ముట్టడి

**- మాలమహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుట్టి సత్యనారాయణ**



**చేర్యాల సెప్టెంబర్ 06 (జనంసాక్షి) :**
చేర్యాల మండల కేంద్రంలో జాతీయ మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుట్టి సత్యనారాయణ ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాలలపట్ల సవతి తల్లి ప్రేమను చూపిస్తూ అణిచివేస్తున్న తీరు దురదృష్టకరం, దళితుల మధ్య వర్గీకరణ చేసి వాళ్లకు తీరని అన్యాయం చేశారు, జీవో నెంబర్ 99 తీసుకువచ్చి మాల విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేశారని వాపోయారు. రోస్టర్ పాయింట్ 22 నుండి 1పాయింట్ కు తగ్గించి జీవోను సవరించాలని డిమాండ్ చేశారు. ఈ విషయం పట్ల మాల ప్రజా ప్రతి నిధులు అసెంబ్లీలో చర్చించాలని కోరారు. మాలల పట్ల రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరిని నిరసిస్తూ సెప్టెంబర్ 8వ తారీఖున 119 నియోజకవర్గాలలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాలను ముట్టడిస్తున్నామని ప్రక టించారు. క్యాంపు కార్యాలయాల ముట్టడికి మాల సోదరులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. జీవో నెంబర్ 99 ప్రతులను దగ్ధం చేయాలని కోరారు. మాలల అస్తిత్వాన్ని దెబ్బతీయాలని ఎవరు చూస్తే సహించేది లేదని హెచ్చరించారు.





# ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది

## ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్ నగర్ బ్యూరో ఆగష్టు 06(జనం సాక్షి):**
ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఉపాధ్యాయ దినోత్సవాన్ని పుర స్కరించు కుని మహబూబ్ నగర్ ప్రైవేటు స్కూల్ అసో సియేషన్ ఆధ్వర్యంలో స్థానిక ప సుల కిష్టారెడ్డి ఫంక్షన్ హాల్‌లో సామూహిక గురు పూ జోత్సవం వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై పలువురు ఉపాధ్యాయులను ఘనంగా సన్మా నించారు. జిల్లా గ్రం థాల య సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ మాజీ మున్సిపల్ కౌన్సిలర్ ఖాజా పాషా, సీనియర్ ఉపాధ్యాయులు సూర్యనారాయణ, రామకృష్ణ మఠం నిర్వ హకులు రాజమల్లేష్ వివిధ ప్రైవేట్ పాఠశాల ల ఉపాధ్యాయులు తదితరు లు పాల్గొన్నారు.

## మహబూబ్ నగర్ ఫస్ట్ శిక్షణా కేంద్రంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**- ఫస్ట్ శిక్షణా కేంద్రంలో ఆడపడుచులకు తన సొంత నిధులతో నైపుణ్య శిక్షణ**

**మహబూబ్ నగర్ బ్యూరో ఆగష్టు 06(జనం సాక్షి):** ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని మహబూబ్ నగర్ నగరం లోని మహబూబ్ నగర్ ఫస్ట్ శిక్షణా కేంద్రంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహబూబ్ నగర్ ఫస్ట్ పర్యవేక్షకులు గుండా మనోహర్ మాట్లా డుతూ వంటింటికే పరి మితం అనుకున్న మహిళల ను తమ కాళ్ళ మీద తాము నిలబెట్టేందుకు గౌరవ మహ బూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సంకల్పించి, మహబూబ్ నగర్ ఫస్ట్ పేరుతో మహిళలకు ఉచితంగా వివిధ కోర్సుల్లో నైపుణ్య శిక్షణ ఇప్పించడం వివిధ మార్గాల్లో ఉపాధి ఉద్యోగ అవకాశాలు లభించాయని తెలిపారు. వివిధ కోర్సు ల్లో మహిళలకు శిక్షణ తరగతులను నిర్వహిస్తున్న టీచర్లను ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యే పిఎ అనిల్, మహ బూబ్ నగర్ ఫస్ట్ ఇంచార్జీ నిజలింగప్ప, శిక్ష కులు గౌతమి, కవిత, అనూష పాల్గొన్నారు.

## దేశ భవిష్యత్తుని నిర్ణయించేది ఉపాధ్యాయులే

**- కరస్పాండెంట్ రాజేందర్, ప్రిన్సిపాల్ సదానందం గౌడు**

**కల్వకుర్తి సెప్టెంబర్ 06(జనం సాక్షి)**
కల్వకుర్తి పట్టణంలోని వైఆర్ఎం జూనియర్ డిగ్రీ కళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడు కలు ప్రిన్సిపాల్ సదానందం గౌడు అద్యక్షత న ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల కరస్పాండెంట్ రాజేందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడారు. కళా శాల అధ్యాపకులు నవీన్ కుమార్ యాదయ్య,ప్రభాకర్ గౌడ్, మొగులయ్య, శ్రీశైలం గౌడు, రామకృష్ణ, శ్రీనివాస్, బాల రాజ్, ఉమేష్, హుస్సేన్ భాగ్యలక్ష్మి, షబానా బేగం, శరత్ కుమార్ పాల్గొన్నారు.

## ఉత్తమ బోధన.. పురస్కారాల సాధన

**- 80 మంది ఉపాధ్యాయలకు బ్రహ్మకుమారి సంస్థ సత్కారం**

**- జిల్లా సమగ్ర శిక్ష సీ.ఎం.ఓ. వెంకటేశం**

**సంగారెడ్డి, సెప్టెంబర్ 06 (జనం సాక్షి)**
విద్యార్థుల సమగ్ర వికాసానికి కృషి చేస్తూ జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కా రానికి ఎంపిక అవుతున్నారని జిల్లా సమగ్ర శిక్ష అభియాన్ కమ్యూనిటీ మొబిలైజింగ్ అధికారి సీ.ఎమ్.ఓ. వెంకటేశం అన్నారు. సంగారెడ్డి రాజంపేట రోడ్డులో గల బ్రహ్మ కుమారి సంస్థ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి పురస్కరిం చుకొని (గురు పూజోత్సవం) ఉపాధ్యాయ దినోత్స వాన్ని జరుపుకున్నారు. జిల్లాలోని 80 మంది ఉత్తమ ఉపాధ్యాయు లను ఎంపిక చేసి ఘనంగా శాలువా జ్ఞాపక తో సన్మానించారు. సంగారెడ్డి జిల్లా సమగ్ర శిక్ష అభియాన్ కమ్యూనిటీ మొబిలైజింగ్ అధి కారి సీ.ఎమ్.ఓ. వెంకటేశం ముఖ్య అతిథిగా హాజరైనారు. విశ్రాంత మండల విద్యాధికారి డి.అంజయ్య, బీ.కె జగదీష్, బి.కె రాజవర్ధన్, సంతోష్, రాధిక పాల్గొన్నారు.




## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న కటకం నరేంద్రాచారి

**రేవల్లి, సెప్టెంబర్ 06 (జనంసాక్షి)**
గోపాల్ పేట్ మండలంలోని ఏదుట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న కటకం నరేంద్రా చారి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్నారు. శనివారం వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాల యంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ప్రణా ళిక సంఘం ఉపాధ్యక్షుడు జిల్లెల చిన్నారెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా విద్యాధి కారి అబ్దుల్ ఘని చేతుల మీదుగా ఆయన అవార్డును స్వీకరించారు. దీంతో ఆయనకు కుటుంబ సభ్యులు, పాఠశాల ప్రధానోపాధ్యా యులు వేణాచారి, సహ ఉపాధ్యాయులు మధుసూదన్ రావు, శ్రీనివాసులుతో పాటు పలువురు అభినందనలు తెలిపారు.



## ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనది

**మల్దకల్ సెప్టెంబర్ 6 (జనంసాక్షి)**
మండల కేంద్రంలోనిజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ఉపాధ్యాయ దినోత్స వం ఘనంగా జరుపుకున్నారు. పాఠశాల ప్రధానో పాధ్యాయులు, మండల విద్యాధికారి జి సురేష్ ఆధ్వర్యంలో పాఠశాల ఉపా ధ్యాయుని ఉపాధ్యా యులను విద్యార్థిని విద్యార్థులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సురేష్ మాట్లాడుతూ ఎంత పవిత్రమైనదని తల్లి తండ్రి తర్వాత గురువుదే ఉత్తమ స్థానమని తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యా యులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునికి సన్మానం

**సంగారెడ్డి, సెప్టెంబర్ 06(జనం సాక్షి)**
జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన మునిపల్లి మండలం తాటిపల్లి జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణారెడ్డి కి ఘన సన్మానం చేశారు. శనివారం మునిపల్లి మండల కురుమ సంఘం అధ్యక్షులు తాటిపల్లి మల్లేశం, అందోల్ నియోజకవర్గ ఎస్సీ సెల్ కన్వీనర్ ఏడాకులపల్లి సురేష్, గ్రామస్తులు పవన్, రాజుగౌడ్, నవజ్, అభిషేక్, ఉపాధ్యాయులు శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు.

## ఉత్తమ ఉపాధ్యాయులకు ఘనంగా సత్కారం

**మానవపాడు, సెప్టెంబర్ 06 (జనం సాక్షి)**
ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎర్రవల్లి మండల విద్యాశాఖ కార్యాలయం, కొండేరు నందు మండల విద్యాశాఖ అధికారి జె అమీర్ పాషా ఆధ్వర్యంలో.. మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల సత్కార కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సభాధ్యక్షులు మండల విద్యాశాఖ అధికారి జే అమీర్ పాష అలాగే ముఖ్య అతిథి ఇటిక్యాల మండల విద్యాశాఖ అధికారి సి వెంకటేశ్వర్లు ధర్మవరం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వరద సుందర్ రెడ్డి, వేముల జిహెచ్ఎం హనుమంతు, వల్లూరు జిహెచ్ఎం నారాయణ చారి, వివిధ పాఠశాలల మండలంలోని ప్రభుత్వ, పాఠశాలల నుండి ప్రతిభ కనబర్చిన ఉపాధ్యాయులను గుర్తించి, ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు ప్రదానం చేశారు.



